క్లుప్తంగా

ఉపాధ్యాయులకు సత్కారం



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న గ్రామస్తులు

నరసన్నపేట: మండలంలోని రావులవలస ఎంపీయూపీ స్కూల్లో పనిచేస్తూ బదిలీపై, ఉద్యోగోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులను గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు బుధవారం సత్కారించారు. ఉద్యోగోన్నతిపై వెళ్లిన సి.హెచ్.సుదర్శనరావు, వి.పద్మనాభరాజు, బదిలీపై అయిన బి.ధనలక్ష్మి, జి.శంకరరావును సన్మానించారు. హెచ్ఎం లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.కృష్ణారావు, బుల్లయ్య పాల్గొన్నారు.

ఫిజియోథెరపీతో ఆరోగ్యం మెరుగు



ఫిజియోథెరపీ చేస్తున్న వైద్యురాలు గ్రేస్ శాంతి

హిరమండలం: ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ప్రతీరోజు ఇంటి వద్దన సాధన చేయాలని ఫిజియోథెరపీ వైద్యురాలు గ్రేస్ శాంతి అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో ఎంఈవో కె.రాంబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు బుధవారం ఫిజియోథెరపీ చేశారు. ఫిజియోథెరపీ అవసరమైన చిన్నారులు భవిత కేంద్రం సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సహిత విద్య ఉపాధ్యాయులు ఎస్.సీతంనాయుడు, ఎస్.గోవిందరావు పాల్గొన్నారు.

తీరప్రాంతంలో గస్తీ



బెలమర జంక్షన్‌లో సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్ఐ సత్యనారాయణ

పోలాకి: తీరప్రాంత గస్తీ(కోస్టల్ ఎక్సర్‌సైజ్)లో భాగంగా పోలీసులు మండలంలోని వివిధ ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఎస్ఐ వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని 52 మంది సిబ్బందితో గస్తీ నిర్వహించారు. వనవిష్ణుపురం, పిన్నింటిపేట, బెలమర జంక్షన్, పోలాకి, రేవుఅంపలాంలో ప్రత్యేక బృందాలు 48 గంటలు గస్తీ నిర్వహించనున్నారు. క్విక్‌రియాక్షన్ టీంలు, పెట్రోలింగ్ టీంలతోపాటు నరసన్నపేట సీఐ రాము నేతృత్వంలో సారవకోట, జలుమూరు, నరసన్నపేట ఎస్ఐల ఆధ్వర్యంలో పర్యవేక్షణ బృందాలు సైతం ఏర్పాటుచేశారు.

రూ.20 వేల ఆర్థికసాయం

సారవకోట: మండలంలోని తొగిరి ఎత్తిపోతల పథకం మరమ్మతులకు నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ బుధవారం తన సొంత నిధులు రూ.20 వేలు అందజేశారు. మంగళవారం కిన్నెరవాడలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే దృష్టికి పలువురు రైతులు ఈ సమస్యను తీసుకువచ్చారు. ఎమ్మెల్యే బద్రి గ్రామంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఎత్తిపోతల పథకం సంఘం అధ్యక్షుడు కత్తిరి అప్పలనాయుడుకు ఈ మొత్తం అందజేశారు.

ఐసీడీఎస్ ప్రాజెక్టు తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న పీడీ జయదేవ్

కొత్తూరు: మండల కేంద్రంలో ఉన్న ఐసీడీఎస్ కార్యాలయాన్ని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారి (పీడీ) జి.జయదేవ్ బుధవారం తనిఖీ చేశారు. రికార్డులు, సిబ్బంది హాజరు పరిశీలించారు. ప్రభుత్వ పథకాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీలో ఉన్న పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. నోడల్ ఆఫీసర్ జి.మణి, సీడీపీఓ యు.విమలకుమారి, యూడీసీ బి.జగన్నాథం, బీపీసీ లత, హేమసుందర్, రాజులమ్మ పాల్గొన్నారు.

21 నుంచి ఇంటింటా సర్వే



మాట్లాడుతున్న ఆర్డీఓ శాంతి

పొందూరు: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 21 నుంచి ఆగస్టు 21వ తేదీ వరకు బూత్ స్థాయిలో ఇంటింటా సర్వేను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని శ్రీకాకుళం ఆర్డీఓ బొడ్డేపల్లి శాంతి అన్నారు. తహసీల్దార్ కార్యాలయం సమావేశ మందిరంలో బూత్‌స్థాయి అధికారులు, రెవెన్యూ అధికారులు, వీర్వోలకు ఈ సర్వేపై శిక్షణ ఇచ్చారు. ఆర్డీవో మాట్లాడుతూ ప్రతీ ఇంటికి అధికారులు వెళ్లి ఓటరు కార్డు, ఆధార్‌తో అనుసంధానం జరిగిందా, లేదా, ఓటరు వివరాలు పక్కాగా ఉన్నాయా, లేదా పరిశీలించి డేటాను తయారుచేయాలని సూచించారు. ఈ సర్వేపై ఫిర్యాదులు వస్తే బీఎల్‌ఓలు బాధ్యత వహించాలన్నారు. ఇన్‌చార్జి తహసీల్దార్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వలంటీర్లకు సలాం

కరోనా విపత్కర సమయంలో కుటుంబ సభ్యులు, బంధులు కూడా చేరదీయలేదు. అలాంటి సమయంలో గ్రామ వలంటీర్లే అదుకున్నారు. ప్రతినెలా ఒకటో తేదీన ఇంటికి వచ్చి పింఛన్ అందిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి, అర్హత ఉంటే వెంటనే మంజూరు అయ్యేలా కృషి చేస్తున్నారు.

ఎప్పటికీ మర్చిపోలేం



కరోనా సమయంలో మా వలంటీర్ జి.శేఖర్ అందించిన సేవలను ఎప్పటికీ మర్చిపోలేం. గ్రామంలోని వీధులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించారు. వైరస్ వ్యాప్తి చెందకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. ఇంటికే రేషన్ సరుకులు తీసుకువచ్చి అందజేశారు. ప్రాణాలకు తెగించి పింఛన్‌ను ఇంటివద్దకే వచ్చి అందించారు. వృద్ధాప్యంలో కూడా కన్న పిల్లలు కంటే ఎక్కువగా మమ్మల్ని చూసుకుంటున్నారు. అలాంటి వలంటీర్ల గురించి పవన్ కల్యాణ్ తప్పుగా మాట్లాడటం సరికాదు.

– ఎల్.సూర్యనారాయణ, పాత నిమ్మతొర్లాడ, ఆమదాలవలస మండలం

ఇంటి స్థలం వచ్చింది



నేను ఒంటరి మహిళను. తురకపేట గ్రామంలో సెంటు భూమి కూడా లేదు. కూలి పనులు చేసుకుని జీవిస్తున్నాను. వలంటీరు జి.శ్రీధర్ ఇంటి స్థలం దరఖాస్తు చేసుకోమని చెప్పారు. ఊరిలో పెద్దలను కలవమంటే వెళ్లి కలిశాను. పేదరాలిని అని గుర్తించి నాకు జగనన్న కాలనీలో ఇంటి స్థలం ఇచ్చారు. ఆదే విధంగా మా వలంటీరు ఒకటో తేదీ ఉదయానికే పింఛన్ డబ్బులు ఇంటికి తెచ్చి ఇస్తున్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా, అధికారులు చుట్టూ తిరగకుండా వలంటీర్లే తమ పనులు చేస్తున్నారు.

– నానుపాత్రుని జయలక్ష్మి, తురకపేట, ఎల్.ఎన్.పేట మండలం

సమాచారం ఇస్తున్నారు



ప్రభుత్వ పథకాలు.. రాయితీలకు సంబంధించిన సమాచారాన్ని మా వలంటీర్ మరడ సుధారాణి ఎప్పటికప్పుడు వివరిస్తుంటారు. వాటి ద్వారా మాకు లబ్ధి చేకూరుతోంది. నాకు వృద్ధాప్య పింఛన్ నెలకు రూ.2750, రైతు భరోసా ఏడాదికి రూ.13500, మా పిల్లలకు జగనన్న విద్యాదీవెన పథకం, అమ్మఒడి ద్వారా ఏడాదికి రూ.15 వేలు, నా భార్యకు వైఎస్సార్ చేయూత ద్వారా ఏడాదికి రూ.18వేలు, వైఎస్సార్ ఆసరాలో భాగంగా ఏడాదికి రూ.7 వేలు ఇస్తున్నారు. మా కుటుంబానికి ఏడాదికి సుమారుగా రూ.86వేలు అందుతున్నాయి. ఇవన్నీ మాకు అందడానికి వలంటీర్ తోడ్పాటు ఎంతో ఉంది.

– నల్లాన అర్జునరావు మూలివీధి హిరమండలం

పథకాలు అందుతున్నాయి..



గతంలో ప్రభుత్వాలు అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి మాకు తెలిసేదికాదు. వాస్తవానికి చాలా పథకాలకు మేం అర్హులమై ఉండి కూడా లబ్ధిపొందలేకపోయాం. వలంటీర్ వ్యవస్థ వచ్చాక ఆ సమస్య తీరింది. మా వలంటీర్ పేరు మరడ సుధారాణి. ఎప్పుడు ఏ పథకానికి దరఖాస్తు చేసుకోవాలో మా ఇంటికి వచ్చి చెబుతారు. దగ్గరుండి దరఖాస్తు చేయించి తీసుకువెళ్లి మంజూరు చేయిస్తారు. నాకు వితంతు పింఛన్, కాపునేస్తం, మా అబ్బాయికి ఫీజురీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు వర్తించాయి. ఇందులో వలంటీర్ సాయం ఎంతో ఉంది.

– పెరబత్తుల వెంకటరత్నం, హిరమండలం మండలం

వలంటీర్ వల్లే పింఛన్



నేను నరసన్నపేట మండలం ఉప్పరిపేట గ్రామంలో నివసిస్తున్నాను. వృద్ధాప్యపు పింఛన్ వచ్చేది. మధ్యలో ఆగిపోయింది. రెండు నెలలు పింఛన్ రాలేదు. ఇబ్బంది పడ్డాను. మా ప్రాంత వలంటీర్ జి.రాజేష్ వచ్చి అన్ని రకాలుగా సహకరించి దగ్గరుండి అవసరమైన కాగితాలు పెట్టించాడు. మళ్లీ పింఛన్ వస్తుంది. చాలా ఆనందంగా ఉంది. ఇప్పుడు ఇంటికి వచ్చి ప్రతీ నెలా పింఛన్ ఇస్తున్నాడు. వలంటీర్ చేసిన మేలు మరిచిపోలేను.

– చక్కా అచ్చెమ్మ ఉప్పరిపేట, ముషిడిగట్టు పంచాయతీ, నరసన్నపేట మండలం

జగనన్న సురక్షతో ఉచిత సేవలు

- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి

అర్హత ఉండి వివిధ కారణాలతో పథకాలు అందని వారిని గుర్తించి, వారికి పథకాలు అందించాలనే లక్ష్యంతోనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని స్పీకర్ తమ్మినేని సీతారాం, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, పాతపట్నంరెడ్డి శాంతి అన్నారు. 11 రకాల సేవలను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. సరుబుజ్జిలి మండలం తెలికిపెంట సచివాలయంలో బుధవారం నిర్వహించిన జగనన్న సురక్షలో స్పీకర్ పాల్గొని లబ్ధిదారులకు ధృవపత్రాలు అందజేశారు. నరసన్నపేట మండలం చోడవరం, తెలగవలసల్లో నిర్వహించిన జగనన్న సురక్ష గ్రామ సభల్లో ఎమ్మెల్యే కృష్ణదాస్ పాల్గొని లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందించారు. నరసన్నపేట నియోజకవర్గంలో ఇప్పటి వరకు 8,200 మందికి ప్రయోజనం కలిగిందన్నారు. పాతపట్నం మండలంలోని బూరగాం, ఎల్.ఎన్.పేట మండలంలోని తురకపేట, కొత్తూరు మండలంలోని మెట్టూరు గ్రామ సచివాలయాల వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొని లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. నరసన్నపేట, ఆమదాలవలస, పాతపట్నం నియోజకవర్గాల్లోని పలుచోట్ల జగనన్న సురక్ష కార్యక్రమాలను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



సరుబుజ్జిలి: తెలికిపెంటలో ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



నరసన్నపేట: చోడవరంలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



పాతపట్నం: బూరగాంలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస రూరల్: కట్యాచార్యులపేటలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణిశ్రీ



మెళియాపుట్టి: పెద్దలక్ష్మీపురంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



ఎల్.ఎన్.పేట: తురకపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు: మెట్టూరులో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



బూర్జ: తోటవాడలో ధ్రువపత్రాలు అందజేస్తున్న అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- స్పీకర్ తమ్మినేని సీతారాం



సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధి మెట్టక్కివలసలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ అర్హులైన వారికి సంక్షేమ పథకాల ద్వారా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామన్నారు. నిరుపేదల గౌరవాన్ని పెంచేలా ఈ ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. సాంకేతిక పరమైన సమస్యలతో సంక్షేమ పథకాలు అందకపోతే జగనన్న సురక్ష ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎం.రవిసుధాకర్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, వార్డు సచివాలయాల కో ఆర్డినేటర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, బోర చిన్నంనాయుడు, మాజీ కౌన్సిలర్ బొడ్డేపల్లి అజంత కుమారి, వైఎస్సార్‌సీపీ నాయకులు బొడ్డేపల్లి రవి, పాదిలాపు తిరుపతి, కుప్పిలి సత్యనారాయణ, పొన్నాడ చిన్నారావు, సంపతిరావు రామారావు వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వలంటీర్లకు నియామకపత్రాల అందజేత

ఆమదాలవలస: ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులను భర్తీచేసే ప్రక్రియను మున్సిపల్ అధికారులు చేపట్టారు. అర్హులైన వారికి స్పీకర్ తమ్మినేని సీతారాం బుధవారం నియామకపత్రాలు అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డు సొట్టవానిపేట, రెండో వార్డు కృష్ణాపురం, 12వ వార్డు లక్ష్మీనగర్, 16వ వార్డులకు వలంటీర్ పోస్టులను భర్తీ చేశారు. మున్సిపల్ కమిషనర్ ఎం.రవి సుధాకర్, వైఎస్సార్‌సీపీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, మాజీ కౌన్సిలర్లు దుంపల శ్యామలరావు, పాదుగు శ్రీను, శిల్లా మల్లికార్జునరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ఆరిలోవ: జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీకాకుళం జిల్లావాసి మృతి చెందాడు. ఆరిలోవ ఎస్ఐ అప్పారావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బెలమాం గ్రామానికి చెందిన కోటేశ్వరరావు(40) బైక్‌పై నాలుగు రోజుల క్రితం విశాఖపట్నం అల్లిపురంలో ఉన్న తన తమ్ముడి ఇంటికి వచ్చాడు. తిరిగి బైక్‌పై బుధవారం శ్రీకాకుళం బయలుదేరాడు. జూపార్కు వద్దకు వెళ్లే సరికి వెనుక నుంచి మధురవాడ వైపు వెళ్తున్న బొలేరో.. బైక్‌ను ఢీకొంది. కొనఊపిరితో ఉన్న కోటేశ్వరరావును ట్రాఫిక్ పోలీసులు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. మృతుడి చెల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

వివాద స్థలం పరిశీలన



రాళ్లక్వారీ రహదారిని పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ, పంచాయతీ సిబ్బంది

పాతపట్నం: మేజర్ పంచాయతీ పరిధిలోని రాళ్లక్వారీ, విశాఖ డైరీ కార్యాలయం వద్ద ఇటీవల రహదారిపై గోడ కట్టిన వివాదంపై టెక్కలి డివిజన్ డీఎల్‌పీఓ ఐ.వి.రమణ బుధవారం పరిశీలించారు. వర్షం కురిస్తే శివశంకర్ కాలనీ ఐదో లైన్ నుంచి వరద నీరు రాళ్ల క్వారీ మీదుగా ఇళ్లల్లోకి వస్తుందని స్థానికుడు కనకాల నారాయణ, తదితరులు డీఎల్‌పీఓకు తెలిపారు. డీఎల్‌పీఓ, ఈఓ కూర్మారావు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

పనితీరు మారకపోతే చర్యలు



చాపర అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ టీం సభ్యులు

మెళియాపుట్టి:మండలంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ టీం సభ్యులు బుధవారం పర్యటించారు. చాపర-1 అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్త జ్యోతి పట్నాయక్ పనితీరు బాగులేదని ఇదివరకే గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని కమిషన్ సభ్యులు లక్ష్మీరెడ్డి, దేవి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గుడ్లు మిగిలిపోయి స్టాక్ ఉన్నట్లు, 15 రోజులుగా ఎండీయూ ఆపరేటర్ వద్దనుంచి కంది పప్పుతీసుకోకుండా చింతపండు చారుతో పిల్లలకు అన్నం పెడుతున్నట్లు గుర్తించారు. ఎండీయూ ఆపరేటర్ కేశవరావుతో ఫోన్లో మాట్లాడారు. సరుకుల పంపిణీలో అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలకు ప్రాధాన్యత ఇవ్వాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవన్నారు. బందపల్లి, నేలబొంతు ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని ఎఫ్‌సీఐ గొడౌన్‌లో స్టాక్, రికార్డులను తనిఖీ చేశారు. కొద్దిరోజులుగా వేయింగ్ మిషన్ పనిచేయకుండానే సరుకులు పంపిణీ చేస్తున్నట్లు గుర్తించారు. ఐసీడీఎస్ శ్రీకాకుళం పీడీ జయభారతి, జిల్లా పౌరసరఫరాల శాఖలధికారి వెంకటరమణ, పాతపట్నం సీడీపీఓ విమలారాణి, తహసీల్దార్ సరోజిని పాల్గొన్నారు.

వలంటీర్లపై పవన్ వ్యాఖ్యలు సిగ్గుచేటు



సరుబుజ్జిలి: రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



కొత్తూరు: మాట్లాడుతున్న మామిడి శ్రీకాంత్

- స్పీకర్ తమ్మినేని సీతారాం

సరుబుజ్జిలి: నిస్వార్థంగా సేవలు అందజేస్తున్న గ్రామ వలంటీర్లపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన ఆరోపణలు సిగ్గుచేటని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం తెలిపారు. మండలంలోని రావివలస గ్రామంలో రూ. 21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.28 లక్షలతో జల్‌జీవన్ మిషన్ ద్వారా నిర్మించిన ఇంటింటికీ తాగునీటి కుళాయిలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ కరోనా సమయంలో చంద్రబాబు, పవన్ వారి ఇళ్లల్లో దాగుంటే, వలంటీర్లు తమ ప్రాణాలు ఫణంగా పెట్టి సేవలు అందించారని గుర్తుచేశారు. పవన్ సినిమాల్లో మాదిరిగా ఊగిపోతూ ఆవేశంగా అర్థరహితమైన విమర్శలు చేయడం తగదన్నారు. చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్టునే పవన్ చదువుతున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభంజనానికి చంద్రబాబు, పవన్ బంగాళాఖాతంలో కలిసిపోక తప్పదని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు జి.వి.శివానందమూర్తి, లావేటి అనిల్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ బెవర కృష్ణవేణి, పీఏసీఎస్ చైర్మన్ కె.చంద్రశేఖర్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, బీసీ సెల్ అధ్యక్షుడు మూడడ్ల రమణ, రావివలస, పాలవలస సర్పంచ్‌లు వండాన కృష్ణ, గజ్జిన మోహనరావు, అధికారులు పాల్గొన్నారు.

పవన్ క్షమాపణ చెప్పాలి

కొత్తూరు: నిస్వార్థంగా ప్రజలకు సేవలను అందిస్తున్న వలంటీర్లపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేయటం దురదృష్టకరమని, వలంటీర్లకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని తూర్పుకాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ మామిడి శ్రీకాంత్ అన్నారు. కొత్తూరులో బుధవారం విలేకరులతో మాట్లాడారు. రాజకీయాల్లో పరిణితి చెందని పవన్ మాటలు సభ్యసమాజానికి చేటు తెచ్చేలా ఉన్నాయన్నారు. ప్రతిపక్షాలు ప్రజల పక్షాన బాధ్యత తీసుకుని విమర్శలు చేయాలని, ప్రజల కష్టాలు ప్రభుత్వానికి తెలియజేయాలే తప్ప బాధ్యతా రహిత్యంగా వ్యవస్థలపైన, వ్యక్తులపైన తప్పుడుగా మాట్లాడటం తగదన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన వలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసిన తరువాత ప్రజల పనులు సులువుగా జరుగుతున్నాయన్నారు. ఈ వ్యవస్థను అనేక రాష్ట్రాల ముఖ్యమంత్రులు కొనియాడారని గుర్తుచేశారు. వలంటీర్లకు క్షమాపణ చెప్పకపోతే ప్రజలే తగిన బుద్ధిచెబుతారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు గోగుల వరప్రసాద్ నాయుడు, పడాల లక్ష్మణరావు, కొమనాపల్లి వలిసినాయుడు, రౌతు సాయికుమార్ నాయుడు, వై.గోవిందరావు, రామారావు, కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇది రైతు పక్షపాతి ప్రభుత్వం



గాతలవలసలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

పోలాకి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. గాతలవలసలో రూ.21 లక్షలతో నిర్మాణం చేపట్టిన రైతు భరోసా కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయం దండగ అనే చంద్రబాబు పాలన నుంచి విముక్తిచెందిన రైతులు ఈ నాలుగేళ్లలో ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు ప్రభుత్వం అందిస్తున్న సాయంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుందన్నారు. ఆర్‌బీకేల ద్వారా ఎరువులు, విత్తనాలు, ఇతర ఇన్‌పుట్స్ అందజేస్తున్నామన్నారు. ఈ-క్రాప్ బుకింగ్‌తో రైతులు పండించే పంటలకు అన్నిరకాలుగా అండగా నిలిచేకార్యక్రమం జరుగుతుందని వివరించారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఉర్జాంలో స్థానిక సర్పంచ్ కణితి సత్తిబాబు అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు, ఏఎంసీ చైర్మెన్ దుంపల భాస్కరరావు, రాయల మల్లేసు, దంత రమణ, రెంటికోట త్రినాథరావు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: ప్రజలకు సంక్షేమ పాలన అందివ్వటమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన ధ్యేయమని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. గొట్టిపల్లి గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను బుధవారం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రారంభించారు. గిరిజనులకు పోడు, ఆటవీ భూములకు సాగు హక్కు పట్టాలు ఇచ్చి రైతు భరోసా, పెట్టుబడి సాయం అందిస్తున్నారని గుర్తుచేశారు. గిరిజన రైతులకు 90 శాతం రాయితీపై విత్తనాలు, యంత్ర పరికరాలకు ఇస్తున్నట్లు గిరిజనులకు తెలిపారు. పండించిన పంటలకు గిట్టుబాటు కల్పించేందుకు పంట నిల్వ కేంద్రాలు, శీతల కేంద్రాలు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాద్, పీఏసీఎస్ అధ్యక్షుడు చింతాడ సూర్యనారాయణ, పార్టీ నాయకులు బూర్లె శ్రీనివాసరావు, గండివలస ఆనందరావు, పంకజదాస్, లోతుగెడ్డ తిరుపతిరావు, కుంచాల రత్నాలు కామక త్రినాథరావు, రామకృష్ణ, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.